**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana సంపుటి: 1, | సంచిక: 88 | volume : 1, Issue : 88 | సోమవారం 27 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## షర్దా సిన్హా గీతాలతో ఛఠ్ ఉత్సవానికి ప్రత్యేక శోభ



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఛఠ్ మహాపర్వ శుభారంభం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన లిలి'బీహార్ కోకిల'లిలిగా ప్రసిద్ధి చెందిన దివంగత లోక్ గాయని షర్దా సిన్హాను గుర్తుచేసుకున్నారు. కేవలం ఒక రోజు ముందు తనకు బేగుసరాయ్ వెళ్లే అవకాశం లభించిందని, ఆ బేగుసరాయ్ జిల్లాతో షర్దా సిన్హాకు ఆత్మీయ అనుబంధం ఉందని మోదీ పేర్కొన్నారు. ఛఠ్ పండుగకు తన గీతాల ద్వారా షర్దా సిన్హా మరియు ఇతర లోక్ కళాకారులు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక భావాన్ని జోడించారని ప్రధానమంత్రి కొనియాడారు. సాంప్రదాయకంగా పాటలు, రాగాలలో భక్తి మరియు ప్రకృతి యొక్క అద్భుతమైన భావం నిండి ఉంటుందని మోదీ అన్నారు. ఛఠ్ పండుగలో భక్తి, ఆరాధనతో పాటు ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఈ మహాపర్వ దినాన, షర్దా సిన్హా మరియు బీహార్‌లోని ఇతర ప్రముఖ లోక్ కళాకారులు ఆలపించిన ఛఠ్ పాటలను తాను పంచుకుంటున్నానని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ఈ గీతాలను విన్న ప్రతి ఒక్కరూ మంత్రముగ్ధులవుతారని, ఛఠ్ మైయ్య అనుగ్రహం లభిస్తుందని ఆయన ఆకాంక్షించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రధాని మోదీ ఛఠ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూనే, ఈ గీతాలను విని, ఈ పండుగ ఆనందాన్ని, భక్తి భావాన్ని మరింత పెంచుకోవాలని కోరారు. ఛఠ్ మహాపర్వం సందర్భంగా సూర్య భగవానుడిని మరియు ఛఠీ మాతను ప్రార్థిస్తున్నానంటూ, ఈ పండుగ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను, శ్రేయస్సును నింపుతుందని మోదీ ఆకాంక్షించారు.

## నేడు మద్యం షాపులకు డ్రా.. ఏర్పాట్లు చేసిన ఎక్సైజ్ శాఖ



తెలంగాణ ఎక్సైజ్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా 34 ప్రాంతాల్లో 2,620 మద్యం దుకాణాలకు లాటరీ ద్వారా లైసెన్స్ కేటాయించే ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ లాటరీ ప్రక్రియ నేడు ఉదయం 11. 00 గంటలకు కలెక్టర్ల చేతుల ద్వారా నిర్వహించబడనుంది. మద్యం షాపుల డ్రాకు హైకోర్టు ఆమోదం కూడా అందించినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 2,620 మద్యం షాపులకు మొత్తం 95,137 దరఖాస్తులు సమర్పించబడ్డాయి. ఈ దరఖాస్తులను లాటరీ విధానంలో పరిశీలించి, సరైన కేటాయింపును నిర్ణయించనున్నారు. ఈ లాటరీ ప్రక్రియ ద్వారా రాష్ట్రంలోని మద్యం షాపుల లైసెన్స్‌లను న్యాయపరంగా, పారదర్శకంగా కేటాయించడానికి చర్యలు తీసుకున్నారు. ఇలాంటి ఏర్పాటు ద్వారా న్యాయపరమైన అవకాశాలను కల్పిస్తూ, అవినీతి నివారణకు కూడా దోహదపడుతుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.


## బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి



**-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..**

బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం నిజామాబాద్ ఎంపీ అర్వింద్ రాజీనామా చేయాలని, బీసీలకు అర్వింద్ ఆరాధ్య దైవంగా మిగిలిపోతారని కవిత అన్నారు. నిజామాబాద్ శివారులోని కృష్ణ హోటల్ లో ఆదివారం కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ సర్కార్ మైనార్టీలో ఉందని, బీజేపీ తెలంగాణలోని ఎంపీలంతా బీసీ బిల్లు కోసం రాజీనామా చేస్తే బిల్లు అదే నడుచుకుంటూ వస్తుందని కవిత అన్నారు. నేను జనం బాటకు వస్తున్నానని.. తెలిసి మరో బీజేపీ ఎంపీ నా గురించి ఇష్టానుసారంగా మాట్లాడారని కవిత అన్నారు. ఇక్కడున్న బీజేపీ ఎంపీ ఉన్నా లేనట్లేనన్నారు. గతంలో మాధవ నగర్ బ్రిడ్జి గురించి అర్వింద్ చాలా మాట్లాడారని, ఇప్పుడు రెండేళ్లవుతున్నా బ్రిడ్జి పనుల్లో పురోగతి లేదన్నారు. గతంలో కే ట్యాక్స్ నడుస్తుందని ఆరోపణలు చేశారని గుర్తు చేసిన కవిత, మరి ఇప్పుడు మీ ట్యాక్స్ నడుస్తుందా? అని అర్వింద్ ను ప్రశ్నించారు. ఎంపీకి చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డి తో లేదంటే మోడీతో మాట్లాడి బ్రిడ్జి పనులు పూర్తి చేయించాలని కోరారు.

## తెలుగు రాష్ట్రాల్లో తుఫాను ఎఫెక్ట్





తెలుగు రాష్ట్రాల్లో తుఫాను ప్రభావం చూపనుంది. ముఖ్యంగా ఏపీలో మొంథా తుఫాను తీవ్ర ప్రభావం చూపనుంది. అక్టోబర్ 28న కాకినాడ వద్ద తుఫాను తీరం దాటనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్రంలోని అత్యంత ప్రభావిత జిల్లాల్లో స్కూళ్లకు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. కాగా నేడు మరిన్ని జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది ప్రభుత్వం. తూర్పుగోదావరి జిల్లాలో 27,28 తేదీల్లో సెలవులు ప్రకటించగా.. కడప, అన్నమయ్య జిల్లాల్లో 27,28 తేదీల్లో.. గుంటూరు, బాపట్ల జిల్లాలో మూడురోజులు సెలవులు ఇచ్చారు. అలాగే కృష్ణా జిల్లాలో 27,28,29 తేదీల్లో పాఠశాలలకు సెలవులు ఇవ్వగా.. కాకినాడ జిల్లాలో ఐదురోజులు సెలవులు ప్రకటించింది ప్రభుత్వం. ఇటు తెలంగాణలో సైతం వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## ఆర్మీ శక్తి ప్రదర్శన అద్భుతం: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్




న్యూఢిల్లీ: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం రోజున భారత సైన్యం నిర్వహించిన 'సామర్థ్య ప్రదర్శన విన్యాసాల'ను తిలకించారు. సరికొత్త ఆయుధ సంపత్తి, సాంకేతికతతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన సైనిక విభాగాలు ప్రదర్శించిన శక్తిని చూసి ఆయన ప్రశంసించారు. ఈ విన్యాసాల్లో భారత సైన్యంలోకి కొత్తగా చేర్చిన 'భైరవ్ బెటాలియన్' మరియు 'అశ్ని ప్లాటూన్' వంటి సంస్థలతో పాటు, ఆధునిక ఆపరేషన్ల నిర్వహణకు సైన్యంలోకి తీసుకువచ్చిన అత్యాధునిక సాంకేతిక ఆస్తుల సమీకృత వినియోగాన్ని సైనికులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శన అత్యంత శక్తివంతంగా, సమర్థవంతంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ ట్విట్టర్ వేదికగా తెలిపారు.– సైన్యం ఆధునికీకరణపై దృష్టి...ఈ ప్రదర్శన పాత) మరియు కొత్త యొక్క సజావుగా సమ్మిళితాన్ని సూచిస్తుందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. భారత సైన్యం సామర్థ్య అభివృద్ధి మరియు సైనిక ఆధునికీకరణ పై ఎంతగా దృష్టి సారించిందో ఈ ప్రదర్శన హైలైట్ చేసిందని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. భారత సైన్యం యొక్క శక్తి మరియు సంసిద్ధతను ఈ విన్యాసాలు ప్రతిబింబించాయని ఆయన అన్నారు.

## ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం..



- రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు..!
- టన్నుల బంగారం లభించే అవకాశం...
- మైనింగ్ లైసెన్స్‌ల టెండర్ ప్రక్రియ...

నేషనల్: దేశంలో అత్యధిక ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్, ఇప్పుడు భారీ బంగారు నిల్వల విషయంలో మరోసారి వార్తల్లో నిలిచింది. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన బన్స్‌వారా జిల్లాలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ఆవిష్కరణతో బన్స్‌వారా.. దేశానికి కొత్త స్వర్ణ రాజధానిగా మారే అవకాశం ఉంది. జిల్లాలోని ఘటోల్ తెహసీల్ పరిధిలోని కంకారియా గ్రామంలో ఈ కొత్త నిల్వలను గుర్తించారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న భుకియా, జగ్‌పురా గనుల తర్వాత ఇది మూడో అతిపెద్ద బంగారు గనిగా నిలవనుంది. భూగర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేల ప్రకారం, కంకారియా ప్రాంతంలో దాదాపు 3 కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం విస్తరించి ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయి. ఈ ప్రాంతంలో మొత్తం 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో 113.52 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసిన తర్వాత సుమారు 222.39 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాజస్థాన్‌లో ఇప్పటివరకు వెలుగుచూసిన అతిపెద్ద బంగారు నిల్వల్లో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం..

# పండుగల వేళ రైల్వేల్లో నరకయాతన


– ఎన్డీఏ సర్కార్‌పై రాహుల్ గాంధీ విమర్శలు...

న్యూఢిల్లీ: దేశంలో పండుగల సీజన్ మొదలైన నేపథ్యంలో, బీహార్‌కు వెళ్లే రైళ్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పండుగల వేళ ఇంటికి వెళ్లాలనే ఆరాటం ఇప్పుడు పోరాటంగా మారిందని ఆయన పేర్కొన్నారు. "ప్రస్తుతం పండుగల మాసం – దీపావళి, భాయ్‌దూజ్, ఛఠ్. బీహార్‌లో ఈ పండుగలు కేవలం విశ్వాసం మాత్రమే కాదు, ఇంటికి తిరిగి రావాలనే ఆరాటం. కానీ, ఈ ఆరాటం ఇప్పుడు ఒక పోరాటంగా మారింది" అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. బీహార్ వెళ్లే రైళ్లు కిక్కిరిసిపోయాయని, టికెట్ దొరకడం అసాధ్యంగా మారిందని, ప్రయాణం అమానవీయంగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఎన్నో రైళ్లలో సామర్థ్యం కంటే 200% వరకు ప్రయాణికులు ఉన్నారు. ప్రజలు రైలు తలుపులు, పైకప్పుల వరకు వేలాడుతున్నారు" అని రాహుల్ గాంధీ విమర్శించారు. – 'డబుల్ ఇంజిన్' సర్కార్‌పై విమర్శలు...కేంద్రంలోని 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వ (కేంద్ర, రాష్ట్రంలో బీజేపీ లేదా మిత్రపక్షాల పాలన) వాదనలు డొల్ల అని రాహుల్ గాంధీ విమర్శించారు. "12,000 ప్రత్యేక రైళ్లు ఏమయ్యాయి? ప్రతి సంవత్సరం పరిస్థితి ఎందుకు మరింత దిగజారుతోంది? బీహార్ ప్రజలు ప్రతి సంవత్సరం ఇలాంటి అవమానకరమైన పరిస్థితుల్లో ఎందుకు ఇంటికి తిరిగి రావాల్సి వస్తోంది?" అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉపాధి మరియు గౌరవప్రదమైన జీవనం లభించి ఉంటే, వారు వేల కిలోమీటర్లు దూరంగా వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. ఈ దయనీయ పరిస్థితి కేవలం ప్రయాణికుల దుస్థితి మాత్రమే కాదని, ఎన్డీఏ మోసపూరిత విధానాలకు, నిజాయితీ లేని వైఖరికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. సురక్షితమైన, గౌరవప్రదమైన ప్రయాణం అనేది హక్కు, అది ఎవరి దయాదాక్షిణ్యం కాదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్‌లో వీళ్లకా మీరు ఓట్లు వేయాల్సింది

– కాంగ్రెస్ అభ్యర్థి ర్యాలీపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు...
– మంత్రులకు మానవత్వం లేదు: ఆర్ఎస్పీ

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ర్యాలీపై తీవ్ర విమర్శలు చేశారు. వ్యభిచార గృహం నడిపించి అరెస్టయిన అఖిల్ యాదవ్ అనే వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి ర్యాలీలో



పాల్గొన్నాడని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, "కత్తులు, కటారులు పట్టుకొని డ్యాన్సులు చేస్తూ పోతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వీళ్ళకా మీరు ఓట్లు వేయాల్సింది?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంత్రుల వ్యవహార శైలిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలలో శ్రీవర్షిత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని చనిపోతే, ఆమె కుటుంబానికి పాడి కౌశిక్ రెడ్డి అండగా నిలిచారు. కానీ మాగంటి సునీత తన భర్తను గుర్తు చేసుకొని ఏడిస్తే, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు అవహేళన చేశారని, వారికి మానవత్వం లేదని ఆయన మండిపడ్డారు. గత రెండు ఏండ్లలో గురుకులాల్లో 110 మంది విద్యార్థులు చనిపోయినా, పాలనను గాలికి వదిలేసి మంత్రులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కందిరీగల్లా తిరుగుతున్నారని విమర్శించారు. పొన్నం ప్రభాకర్ తన సొంత నియోజకవర్గం హుస్నాబాద్‌లో శ్రీవర్షిత చనిపోతే ఎందుకు అక్కడికి వెళ్ళలేదని ఆర్ఎస్పీ నిలదీశారు.

## సుజాతనగర్ రైతు సంఘం మండల మహాసభ కొత్త కమిటీకి ఎన్నిక

**-మండల రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా బచ్చలకూరి శ్రీనివాస్...**
**-మండల అధ్యక్షుడిగా నల్లగోపు పుల్లయ్య ...**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి )**సుజాతనగర్, అక్టోబర్ 26 సుజాతనగర్‌లో తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో కొత్త మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నల్లగోపు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బచ్చలకూర శ్రీనివాసు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బాలు వెంకటేశ్వర్లు, బాణోత్ కిషన్, సహాయక కార్యదర్శిగా లిక్కి నాగరాజు, కోశాధికారిగా భూక్యా శంకర్, అలాగే 14 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. బచ్చలకూర శ్రీనివాసు 2005 సంవత్సరం నుండి పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారు. మూడుసార్లు శాఖ కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా, సిఐటియు మండల కార్యదర్శిగా, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, అలాగే సిపిఎం పార్టీ మండల కమిటీలో కార్యదర్శి సభ్యుడిగా పనిచేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న శ్రీనివాసు పశువుల ఉచిత మేత కోసం, రైతులకు యూరియా అందించాలన్న డిమాండ్‌తో, కాలువల మరమ్మత్తులు చేయాలని, నీటి సరఫరా పునరుద్ధరించాలని, సొసైటీ ధాన్యం దోపిడీపై ప్రజా ఉద్యమాల్లో అగ్రగామిగా నిలిచారు. రైతు సమస్యలపై ప్రత్యక్షంగా పోరాడుతూ, అధికారులను నిలదీస్తూ ప్రజల్లో ఉంటున్న శ్రీనివాసును మండల కార్యదర్శిగా నియమించడాన్ని కమిటీ సభ్యులు స్వాగతించారు. కొత్తగా ఎన్నికైన కార్యదర్శి బచ్చలకూర శ్రీనివాసరావుకు రైతు సంఘం సభ్యులు, నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**-గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణానికై 1.50 కోట్ల నిధులు మంజూరు చేసిన సీతక్క కి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు...**

**వెంకటాపూర్ రామప్ప అక్టోబర్ 26 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్(రామప్ప)మండలంలోని రామానుజాపూర్ గ్రామంలో సీతక్క కృషితో R&B రోడ్డు నుంచి వినాయక రైస్ మిల్లు వరకు నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణానికి 1.50 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు గ్రామపంచాయితీ వద్ద మంత్రి సీతక్క చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థులు హర్షం వ్యక్తంచేస్తూ,,మంత్రి-సీతక్క కి ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు. వారు మా గ్రామ అభివృద్ధిలో భాగంగా నిధులు మంజూరు చేసిందుకు రుణపడి ఉంటాము. ఇలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుండగా,వారికి ఎల్లప్పుడూ మేము అండగా ఉంటూ, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా,, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-బైరెడ్డి. భగవాన్ రెడ్డి,గ్రామకమిటి అధ్యక్షులు-కట్ల. రాజు,మాజీ సర్పంచ్-తుమ్మేటి. రాజిరెడ్డి,మాజీ MPP-బుర్ర. సమ్మయ్య,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు-మారం. సుమన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్-రాజీరు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు-వంచ. రాంరెడ్డి,శ్రీనివాస్,మండల NSUI అధ్యక్షులు-పూసాల. పవన్,కాటం. భాస్కర్ రెడ్డి,కనుకుంట్ల. రవి,బోయిని. భద్రయ్య,పిట్టల. అయిలుస్వామి,కాసిడి. సుదర్శన్ రెడ్డి,బండ్ల. భిక్షపతి,నీరేటి. మొగిలి,వంచ. తిరుపతిరెడ్డి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సన్మార్గంలో నడవడానికి అయ్యప్పస్వామి మాలధారణ



**-చిన్న గురుస్వామి శ్రీధర్...**

**మధిర,అక్టోబర్ 26(మన వార్త):**సన్మార్గంలో నడవడానికి అయ్యప్పస్వామి మాలధారణ దోహదపడుతుందని చిన్న గురుస్వామి చేరుపల్లి శ్రీధర్ అన్నారు. హరిహర సుతుడైన అయ్యప్ప స్వామి శరణుఘోషతో ఆదివారం మధిర పట్టణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో చేరుపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాల ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న గురుస్వామి శ్రీధర్ మాట్లాడుతూ,భక్తి పారవశ్యంతో,అకుంఠిత దీక్షతో స్వాములు 41 రోజులు దీక్ష చేసేటందుకు భక్తులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు దేవంభట్ల కుమార్ స్వామి, భైరవ బొట్ల మధు,స్వాములు వలిశెట్టి శ్రీనివాసరావు,బొర్రా శ్రీనివాసరావు,మాదాసు శ్రీను,దొంతిబోయిన హనుమంతరావు,వై అనిల్ కుమార్,పవన్,బొర్రా సురేష్,సంగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు ముఖ్యఅతిధి గా హాజరైన "చేవెళ్ల శాసనసభ్యులు"



**చేవెళ్ల నియోజకవర్గం అక్టోబర్ 26:మన వార్త ప్రతినిధి** చేవెళ్ల నియోజకవర్గంలో జరిగిన పలు వివాహాది వేడుకలకు,అలాగే కొత్వాల్ గూడ సమీపంలో గల విఎన్ఆర్ ఫామ్స్ లో, ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ లో మరియు స్టార్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలకు ముఖ్య అతిధి గా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన చేవెళ్ల ఎంల్ఏ కాలే యాదయ్య. ఈ వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కామ్రేడ్ భాష నరహరి 36 వ వర్ధంతి వేడుకలు



**చేవెళ్ల నియోజకవర్గం అక్టోబర్ 26:మన వార్త ప్రతినిధి** జన హృదయ నేత కామ్రేడ్ పాషా నరహరి 36వ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన సీపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం,సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, తదితరులు అమరవీరులకు నివాళులు అర్పించారు.

## గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ లో నిత్యవసర సరుకులు పంపిణీ




వాసవి క్లబ్స్ వ్యవస్థాపకులు కేసి గుప్తా గారి వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎజెండా మేరకు గ్రేటర్ వాసవి క్లబ్ మధిర అధ్యక్షులు శ్రీ కోన శ్రీనివాసరావు గుప్త గారు, రాణి గార్ల దంపతుల ఆధ్వర్యంలో ఆదరణ ఫౌండేషన్ మధిరకు చెందిన నిహారణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నటువంటి ఆదరణ సేవా ఫౌండేషన్ నందు వృద్ధులకు మానసిక వికలాంగులకు బియ్యం పప్పులు కూరగాయలు పండ్లు పంపిణీ కార్యక్రమం ఈరోజు జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు కోన శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ నలుగురికి సేవ చేయాలనే సదుద్దేశంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్థాపించినటువంటి కేసు గుప్తా గారు ఎంతోమందికి ఆదర్శనీయుడు ఆయన స్థాపించిన వాసవి క్లబ్ ద్వారా నేడు అనేక లక్షల మంది సేవా కార్యక్రమాలను విస్తృతంగా పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఇరుకుల్లా సురేష్ మరో ఇన్చార్జి కేతేపల్లి సతీష్, పల్లపోతు ప్రసాదరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, దాచేపల్లి ముత్యాలరావు, దాచేపల్లి రాము, నేరెళ్ల శ్రీనివాసరావు, నితిహారిది నిఘ్యహార్ ని తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ షెడ్ నిర్మాణాల ఆరాటం అధికారులు మూగవైఖరి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అక్టోబర్ 26 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా సాగుతున్నాయి. ముఖ్యంగా సూర్య నగర్, తోటపెంట రెడ్డి గార్డెన్స్ సమీప ప్రాంతాల్లో భారీగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి నియమాల ప్రకారం ఏ నిర్మాణం చేపట్టాలన్నా ముందుగా అనుమతి తీసుకోవడం తప్పనిసరి. అయితే కొందరు అక్రమార్కులు నిబంధనలను తుంగలో తొక్కుతూ, అధికారుల అండదండలతో నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయనష్టం జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు తరచుగా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ప్రకటిస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం పూర్తి వైఫల్యం కనిపిస్తోంది. ఫిర్యాదులు వచ్చినా నోటీసులు ఇచ్చి చల్లారిపోతున్నారని, వాటిపై తదుపరి చర్యలు తీసుకునే ప్రయత్నం కనిపించడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భారీ షెడ్ల నిర్మాణాలపై స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు, మచ్చ బొల్లారం పరిధిలో ఇలాంటి నిర్మాణాలు జరుగుతున్నాయా అనే విషయం మా దృష్టికి ఇంకా రాలేదు అంటూ తెలియని వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న నిర్మాణదారులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు,ఇలాంటి నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవడానికి స్థానికులు కోరుతున్నారు.

## పెద్దలను స్మరించుకుంటూ చేసే అన్నప్రసాద సేవ అత్యంత శుభప్రదం...

**-ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి...**

**చేవెళ్ల : అక్టోబర్ 26(మన వార్త ప్రతినిధి)**ఆశ్వీజ అమావాస్య చీకట్లను చీల్చుకుంటూ దీపావళి పండుగతో దీపాల కాంతులతో వెలుగులు నలుదిశలా వెదజల్లుతూ మొదలయ్యే శుభ కార్తీక మాసం మన హైందవ జాతికి ఎంతో ప్రత్యేకం పుణ్యమాసంగా శివకేశవ మాసంగా శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి దీక్షలు మొదలయ్యే కాలంగా ప్రతి ఇల్లు ఒక కోవెలగా మారే శుభ తరుణంగా ప్రాముఖ్యత ఉన్న మాసం కార్తీక మాసం మరి ఈ కార్తీకమాసంలో పెద్దలను స్మరించుకుంటూ చేసే ఏ పుణ్యకార్యమైనా ఎంతో ఫలితాన్ని ఇస్తుంది మరి




అది అన్నప్రసాద సేవ అయితే మరింత పుణ్యఫలితాన్ని చేసినవారికి చేకూర్చుతుంది మహా పాదయాత్రగా గత పది రోజులుగా స్వామి నామస్మరణ చేసుకుంటూ బయలుదేరిన మన గురుస్వామి పాదయాత్ర బృందం ఈరోజు అనంతపురం జిల్లా గుత్తి శ్రీ సత్య సాయి త్రాగునీటి సరఫరా కేంద్రంలో మధ్యాహ్నం భిక్షా కార్యక్రమం కోసం ఆగడం జరిగింది. ఈరోజు ఈ బిక్షా కార్యక్రమాన్ని గత మూడు సంవత్సరాలుగా మన గురుస్వామి మహాపాదయాత్ర బృందంలో ప్రముఖమైన పాత్రను పోషించిన కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కిష్టమ్మ కుమారుడు శ్రీనివాస్ గురు స్వామి వారి ధర్మపత్ని శ్రీమతి స్వప్న, కుమారులు అభిలాష్, రిషి, వెంకట్ స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సన్నిధానం ఈ బిక్ష కార్యక్రమం ఏర్పాట్లలో పాల్గొనడానికి కేతిరెడ్డిపల్లి సన్నిధానం కు చెందిన గతంలో మన గురు స్వామి మహా పాదయాత్ర బృందం సభ్యుడు శ్రీశైలం గురు స్వామి, మాధవరెడ్డి గురు స్వామి, ఉపేందర్ రెడ్డి గురుస్వామి, యశ్వంత్ రెడ్డి కన్య స్వామి స్వాముల సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ శ్రీనివాస్ స్వామి వారి నాన్న స్వర్గీయ వెంకట స్వామి జ్ఞాపకార్థం గత నాలుగు సంవత్సరాలుగా మహా పాదయాత్రలో ఇదే రోజున స్వాములకు అన్న ప్రసాద సేవ చేయడం చాలా ఆనందదాయకమని గతించిన తండ్రి జ్ఞాపకార్థం స్వాములకు అన్నప్రసాద సేవ చేస్తూ వారిని స్మరించుకోవడం చాలా సంతోషాన్ని ఇస్తుంది అని ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి అన్నారు. అని స్వతహాగా శ్రీనివాస్ స్వామి స్వాముల సేవలో నిరంతరం పాల్గొంటారని గత మూడు సంవత్సరాల పాటు మహా పాదయాత్రలో స్వాముల సేవలో ఉంటూ స్వాములను ముందుకు తీసుకెళ్లడంలో శ్రీనివాస్ స్వామి పాత్ర చాలా ముఖ్యమని మన గురుస్వామి మహాపాదయాత్రను మొదలు పెట్టడానికి కేతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం గురు స్వామి, శ్రీనివాస్ గురు స్వామి పాత్ర ఎంతో ఉందని మరి అన్నప్రసాద సేవా కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంత దూరం వచ్చినా శ్రీనివాస్ గురు స్వామి కుటుంబ సభ్యుల పైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారితోపాటు స్వాముల సేవలో పాల్గొనడానికి వచ్చిన గురుస్వాములు స్వాములు అందరి పైన శ్రీ అయ్యప్ప స్వామి వారి దివ్యమైన ఆశీస్సులు సదా ప్రసరించాలని మన గురుస్వామి మహాపాదయాత్ర బృందం తరఫున శ్రీశ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన అయ్యప్ప స్వామి వారిని వేడుకుంటున్నట్లు ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఎనికేపల్లి ముత్యంరెడ్డి గురుస్వామి, వేమారెడ్డి గురు స్వామి, నస్కల్ గోపాల్ రెడ్డి గురుస్వామి, యాదయ్య గురుస్వామి, మనసాన్పల్లి సిద్ధగురు స్వామి, శంకర్ పల్లి రఘురాంరెడ్డి గురుస్వామి, మణి కాంత్ రెడ్డి గురు స్వామి, హైతబాద్ మల్లేష్ గురు స్వామి, శ్రీ రామ్ నగర్ రఘురాంరెడ్డి గురు స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి గురుస్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి గురుస్వామి, వట్టి నాగులపల్లి విఠల్ గురుస్వామి, మాసానిగూడెం లక్ష్మణ్ రెడ్డి గురుస్వామి, కందవాడ రాంరెడ్డి స్వామి, వివిధ గ్రామాలకు చెందిన గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

## అల్వాల్ జిహెచ్ఎంసీలో అక్రమ నిర్మాణాలరాజ్యం అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అక్టోబర్ 26 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు అడ్డుకోలేని స్థాయికి చేరుకున్నాయి. మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం, నాగిరెడ్డి కాలనీ, ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్, అల్వాల్ హిల్స్, రాక్ ల్యాండ్, మూడు డివిజన్లలో నిబంధనలకు విరుద్ధంగా భారీ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఫిర్యాదు వస్తే తప్ప రంగంలోకి రాని అధికారులు, కేవలం నోటీసులు ఇచ్చినట్టే ఇచ్చి, దొడ్డిదారుల్లో అనుమతులు మంజూరు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయడంలో టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా విఫలమైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిహెచ్ఎంసి అధికారులు తరచూ అక్రమ నిర్మాణాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం, నిబంధనలకు మించి నిర్మాణాలు చేపడితే నేలమట్టం చేస్తాం అని చెప్పినా క్షేత్రస్థాయిలో వాస్తవం పూర్తిగా విరుద్ధంగా ఉంది. ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రమాదకరంగా నిర్మాణాలు సాగుతున్నా, అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు ఇచ్చాక బాధ్యతగా పర్యవేక్షణ చేయకుండా వదిలేయడం వల్ల పరిస్థితి అదుపు తప్పుతోంది. సెలవు దినాల్లో కూడా నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది అధికారులు, స్థానిక రాజకీయ పెద్దల సహకారం లేకుండా సాధ్యం కాదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఈ పరిస్థితిని సీరియస్‌గా తీసుకుని అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్న కాంట్రాక్టర్లు, అనుమతులు ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కలిసి చదువుకున్న మిత్రునికి అండగా నిలిచిన స్నేహితులు



**పెబ్బేరు.అక్టోబర్26( మన వార్త ప్రతినిధి)** తొవాలపల్లి గ్రామానికి చెందిన విష్ణు అనారోగ్యంతో రెండు నెలల కిందట మరణించడం జరిగింది తమ అందరితో చదువుకున్న మిత్రునికి ఎంతో కొంత అండగా నిలవాలని 58 వేల 500 రూపాయలు ఆర్థిక సహాయం చేసి అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. గతంలో కూడా ఇలా జరిగినప్పుడు సహాయం చేశాము ఇకముందు కూడా మన మిత్రులలో ఎవరికి ఆపద వచ్చినా మన వంతు సహాయం చేయాలని నిర్ణయించడం జరిగింది. కుటుంబ సభ్యులు సాయం అందించిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అందుబాటులో ఉన్న మిత్రులు వెళ్లి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ,దస్తగిరి, మహేష్,ఖాజా. బంగారు రవి.జి సురేష్, తిరుపతి, శివరాం N.ఆంజనేయులు, B.ఆంజనేయులు. మంగలి రఘు. శేఖర్, నాగరాజు. E.పరశురాములు, కిషోర్ పాల్గొనడం జరిగింది

## అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో పర్మిషన్ లేకుండా బోరు అధికారులు నిర్లక్ష్యం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, అక్టోబర్ 26 మన వార్త:** అల్వాల్ జిహెచ్ఎంసి 133 డివిజన్ మచ్చ బొల్లారం లో ఆదివారం రోజు పర్మిషన్ లేకుండా అక్రమంగా బోరు వేయడం స్థానికుల ఆగ్రహానికి గురైంది. చట్టపరంగా గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ లేదా సంబంధిత మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా బోరు వేయడం అయితే ఇక్కడి వ్యక్తులు ఎలాంటి అనుమతి లేకుండా, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి బోరు పనులు చేపట్టారు. ఈ ఘటనపై స్థానికులు వెంటనే ఎమ్మార్వో, ఎం.ఆర్.ఓ రెవిన్యూ ఇన్స్పెక్టర్ లకు ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయడం ద్వారా అధికారులు అక్రమార్కులకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో తెలంగాణ వాటర్, ల్యాండ్&ట్రీస్ యాక్ట్ (WALTA) ప్రకారం పర్మిషన్ లేకుండా బోరు వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ, అమలులో మాత్రం విఫలమవుతున్నట్లు కనిపిస్తోంది. అనుమతి లేకుండా బోరు వేయడం ఫిర్యాదులు చేసిన కూడా అధికారులు స్పందించడం లేదు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని అక్రమాలు పెరుగుతాయి,అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపి, పర్మిషన్ లేకుండా బోరు వేయించిన వారిపై, అలాగే ఫిర్యాదులను పట్టించుకోని సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని. పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ, పట్టణ అభివృద్ధి నిబంధనలు ఇవన్నీ ప్రజల హక్కు మాత్రమే కాదు, అధికారుల బాధ్యత కూడా. కానీ ఈ ఘటనలో కనిపించిన నిర్లక్ష్యం ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది.



## వీధి కుక్కల దాడిలో బాలికకు తీవ్రగాయాలు....



**చిన్నశంకరంపేట అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి )** వీధి కుక్కల దాడిలో బాలికకు తీవ్ర గాయాలైన సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని మదూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలకు వెళితే గ్రామానికి చెందిన బాగా గౌని భూమా గౌడ్ అరుణ ల కూతురు రిషిక (9 ) ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో ఒక్కసారిగా వీధి కుక్కలు బాలికపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. కుటుంబీకులు మెరుగైన చికిత్స కోసం బాలికను ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని వీది కుక్కలు చాలామందిని గాయపరిచి ఆసుపత్రుల పాలు చేశాయని, ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కలను నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## విద్యాదానం గొప్పదనం...



**-జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 26 (మనవార్త ప్రతినిధి)** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఇందులో కొల్లి ఫౌండేషన్ స్థాపకురాలు కల్పన చౌదరి విద్యార్థులకు రాయడానికి ప్యాడ్లు అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన కల్పన చౌదరి మాట్లాడుతూ "నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదువుతూ గ్రంథాలయాలను వినియోగించుకోవడం సంతోషకర విషయం. నా ద్వారా ఇలాంటి సహాయం చేయడం మనసుకు తృప్తినిస్తుంది. అన్ని దానాల్లో విద్యావిద్యాదానం గొప్పదనం...దానం గొప్పది" అని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా కొల్లి ఫౌండేషన్ ద్వారా గ్రంథాలయాల అభివృద్ధికి మరిన్ని సేవలు అందిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి.మణి, యువనేత లక్ష్మీదేవిపల్లి ఈశ్వర్, పాఠకులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ రాజ్యంలో రైతుల ధాన్యం దళారుల పాలవుతోంది...

**-ప్రభుత్వంపై మండిపడిన మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్...**



**ఇల్లంతకుంట,అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్ పేట గ్రామంలో ఆదివారం రైతులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వదిలేశారని,ప్రభుత్వం మద్దతు ధర 2389 రూపాయలు ఇవ్వాల్సిన చోట రైతులు గత్యంతరం లేక దళారులకు క్వింటాల్కు 1600 నుండి 1700 రూపాయలకే అమ్ముకోవాల్సి వస్తోందని అన్నారు. క్వింటాల్కు ఐదారు వందల రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకు కొంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడేమో రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని,సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారని,రైతుభరోసా పేరుతో 12వేల ఇస్తామని చెప్పి మభ్యపెట్టారని అన్నారు. ప్రభుత్వం వెంటనే మిల్లుల అలాట్మెంట్ చేసి తూకం వేసి ధాన్యం మిల్లులకు తరలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎద్దు ఏడ్చిన ఎండుకాలం నిలవదు...రైతు కన్నీరు పెట్టిన రాజ్యం నిలువదు..అంటూ రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పతనం తప్పదని రసమయి బాలకిషన్ హెచ్చరించారు. వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోయిందని ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## టిజి బీసీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎర్రోజు కిషన్..



**-రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు ఉత్తర్వులు జారీ..**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా ఇల్లంతకుంట మండలానికి చెందిన ఎర్రోజు కిషన్ను నియామకం చేసినట్లు ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న కిషన్ తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ ఫెడరేషన్ ఎదుగుదలకు కృషి చేస్తానని,అన్ని బీసీ కులాల ఐక్యత కోసం పనిచేస్తానని కిషన్ హామీ ఇచ్చారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్...



**ఇల్లంతకుంట,అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కూనబోయిన రఘు-అర్చిత వివాహ వేడుకకు ఆదివారం రోజున మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి,రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పి మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు,మాజీ సర్పంచులు,గ్రామ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయండి...



**నిజాంపేట అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఆదివారం సిఐటియు మండల నాయకులు నీలం బాబు, ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర 5వ మహాసభల వాల్పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక సమస్యలను పూర్తిగా విఫలమవుతుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ అన్యాయం చేసిందని 26 వేలు అమలు చేయడం లేదన్నారు. పని భారం పెంచుతూ శ్రమను దోచుకుంటుందన్నారు. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ కనీస సౌకర్యాలు అమలు చేయడం లేదన్నారు. కార్మికుల సమస్యలను చర్చించడానికి డిసెంబర్ 7,8,9,తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం ఈ మాసభల విజయవంతనికి కార్మికులు కర్షకులు శ్రేయభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు పుష్ప,గ్రామపంచాయతీ కార్మికులు నరేష్,ప్రశాంత్, ఎల్లయ్యశ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి...

**-మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి పిలుపు...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచుంచుపల్లి మండల పరిధిలో బాబు క్యాంపు గ్రామం నందు గల సిపిఐ కార్యాలయం రజబ్ ఆలీ భవనము నందు ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు , మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26 పార్టీ నేతృతంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్న ఆయన అంటూ , శతాబ్ద కాలం పేద ప్రజలు , కార్మిక కర్షిక వర్గాల పోరాటాల చరిత్ర సిపిఐ పార్టీది అని , భూమికోసం , భుక్తి కోసం , పేద ప్రజల విముక్తి కోసం , ఎన్నో ప్రజా ఉద్యమాల నిర్మాణంలో ఎందరో ప్రాణాలు కోల్పోయారని అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మించిన వందేళ్ళ రాజకీయ ప్రస్తావనం కొనసాగించిందన్నారు .ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ కార్యదర్శి డి. రాజా తోపాటు , వివిధ దేశాల నుండి 40 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని అయన అన్నారు. బహిరంగ సభకు ఇంటింటి ప్రచారంతో పాటు నిధి సేకరించాలని ఆయన నాయకులకు సూచిస్తూ , భారీ బహిరంగ సభకు చుంచుపల్లి మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు . అనంతరం పలువురు పార్టీలో జాయిన్ అయ్యారు . వారిని మండల కమిటీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులతో పాటు వివిధ గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు .

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...



**నిజాంపేట అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన కొమ్మాట నర్సింలు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు మెదక్ నియోజకవర్గం ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించి 5000 రూపాయలను మృతిని కుటుంబానికి అందజేయాలని పార్టీ కార్యకర్తల ద్వారా పంపించడం జరిగింది. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఏ చిన్నపాటి కష్టం ఎవరికైనా వచ్చిన వెంటనే స్పందించి తనకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న తిరుపతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దుర్గయ్య, ఎల్లం యాదవ్, మంగలి నరసింహులు, ఎల్లారెడ్డి, మెట్టు బాలయ్య, మెట్టు లింగం, సాకలి శ్రీనివాస్, మహ్మద్ హబీబ్, మంగలి మల్లయ్య, దొంతరమైన రాములు, కోమ్మట రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ...



**నిజాంపేట అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి )** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్,ఆధ్యర్యంలో బాకీ కార్డుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందన్నారు. మాయమాటలతో మోసం చేసిన కాంగ్రెస్ కు రానున్న స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్తారన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దయాకర్, మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఎల్లం, పెంటయ్య,మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మెట్‌పల్లి మున్సిపాలిటీల అభివృద్ధికి 37.40 కోట్లు మంజూరు



**-ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ప్రయత్నాలు విజయవంతం...**

**కోరుట్ల అక్టోబర్ 26 ( మన వార్త ప్రతినిధి ) :** కోరుట్ల మరియు మెట్‌పల్లి మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం నుండి భారీ నిధులు మంజూరు కావడంపై స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కృషిని ఫలంగా రాష్ట్ర ప్రభుత్వం మెట్‌పల్లి మున్సిపాలిటీకి ?18.70 కోట్లు, కోరుట్ల మున్సిపాలిటీకి ?18.70 కోట్లు ు మొత్తం రూ.37.40 కోట్లను విడుదల చేసింది. ఎమ్మెల్యే డా. సంజయ్ ఇటీవల మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ టి.కె. శ్రీదేవి ని కలిసి నిధుల మంజూరుకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సూచనలకు స్పందించిన ప్రభుత్వం, పట్టణాల అభివృద్ధి కోసం తక్షణమే నిధులు అందజేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, నిధుల మంజూరు కోసం కృషి చేసిన శ్రీదేవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం ఈ నిధులతో వివిధ చేపట్టబోయే అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు వితరణ...




**ఇల్లంతకుంట,అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామంలో పాడిరైతు తడిసిన చంద్రయ్య-లత కూతురు అర్చిత వివాహానికి కరీంనగర్ డెయిరీ పుస్తేమట్టెలు అందజేసిన ఇల్లంతకుంట రూట్ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చెపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకట్ రాంరెడ్డి,బాలయ్య,పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు పయ్యావుల

# చిట్కుల శివారెడ్డిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ అక్టోబర్ 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిట్కుల శివారెడ్డి ఇటీవల సీసీఐ కొనుగోలు కేంద్రాల ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ కమిటీ సభ్యులుగా నియామకం అయిన సందర్భంగా ఆదివారం గజ్వేల్ లో చిట్కుల శివారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఏ ఎం సీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వ్యాపారులకి అనుసంధానంగా నియామకం అయిన చిట్కుల శివారెడ్డికి అభినందనలు తెలిపి రైతులకు అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, డైరెక్టర్ యాదగిరి, నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్,అజ్గర్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు


# కొమురవెల్లి సుధాకర్ గుప్తకు ఘన సన్మానం





**గజ్వేల్ అక్టోబర్ 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శిశుమందిర్ ప్రాంగణంలో ఆదివారం సంచార జాతుల కళా ప్రదర్శన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వ్యాపారవేత్త కొమరవెల్లి సుధాకర్ మాట్లాడుతూ సంచార జాతుల కళా ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని రాష్ట్రంలో నలుమూలల నుండి కళాకారులను ఒకచోటకు తీసుకువచ్చి ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు అనంతరం, సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు ఆధ్వర్యంలో కొమరవెల్లి సుధాకర్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా నరేష్ బాబు మాట్లాడుతూ వ్యాపారంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న కొమురవెల్లి సుధాకర్ గుప్తా పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు

# దశాబ్దాల కలను నెరవేర్చిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**-తొండల గోపవరం పంచాయతీ పరిధిలో తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతం దొడ్డ దేవరపాడుకు రాకపోకలు చిరకాల వాంఛ నెరవేరబోతుంది...**





PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (ROADS) DEPARTMENT

G.O.Rt.No.612 Dated:24.10.2025

Read:-

From the ENC, PR, Hyderabad Lr.No.AEE/DEEII/Proposals/Madhira/Khammam/2024, dated 31.07.2025.

***

ORDER:-

In the reference read above, the Engineer-in-Chief, Panchayat Raj, Hyderabad has requested to accord administrative sanction for certain Road works under CRR (Plain) Grant with an estimate cost of Rs.5675.00 Lakhs.

2. Government after careful examination of the proposal, hereby accord administrative sanction for the following (15) works with an estimated cost for an amount of Rs.5675.00 Lakhs (Rupees Five Thousand Six Hundred and Seventy Five Lakhs only), under CRR (Plain) Grant for the financial year 2025-26:

| Sl. No. | Name of the Mandal | Name of the GP | Name of the Road | Length in KM | Total Estimate cost (Rs. in Lakhs) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | Madhira | Mallaram | BT R/F Mallaram to Mittagudem | 6.20 | 1060.00 |
| 2 | Madhira | Matoorpeta | BT R/F Ambarupeta to Matoorpeta | 4.50 | 771.00 |
| 3 | Madhira | Thondalagopavaram | BT R/F Saipuram to Doddadevarapadu | 1.00 | 174.00 |
| 4 | Mudigonda | Suvarnapuram, Mutharam | BT to R/F Suvarnapuram to Mutharam | 2.20 | 250.00 |
| 5 | Mudigonda | Medepalli, Laxmipuram (Y) | BT R/F Medepalli to Laxmipuram (Y) | 3.60 | 400.00 |
| 6 | Mudigonda | Banapuram | C/o. 4Vt of 1000mm Dia Pipe Culvert Retaining wall from Banapuram to Peddamandava R&B Road | 0.00 | 30.00 |
| 7 | Mudigonda | Medepalli, Yedavalli | BT R/F Medepalli Yedavalli ZP Road to Yoganandha Laxminarasimha Swamy Temple | 0.40 | 50.00 |
| 8 | Yerrupalem | Takellapadu, Dendukuru | BT road from Takkellapadu to Madhira Yerrupalem R&B Road | 3.00 | 450.00 |
| 9 | Yerrupalem | Inagali, Saidellipuram | BT road from Inagali to Saidellipuram | 3.50 | 675.00 |
| 10 | Yerrupalem | Inagali, Sadellipuram | BT to road from Inagalli to Siddinenigudem road | 2.50 | 375.00 |
| 11 | Yerrupalem | Mulugumadu Saidellipuram | Balance work BT to road from Mulugumadu Nagavarapadu | 2.50 | 375.00 |

**మధిర, అక్టోబర్26( మన వార్త)** దశాబ్దాలుగా తెలంగాణ ప్రాంతం నుండి ఆంధ్రాకు వెళ్ళు మార్గమైన సాయి పురం మీదుగా దొడ్డ దేవరపాడు వెళ్ళుటకు దాదాపు కిలోమీటర్ సుమారు రోడ్డు మార్గం లేక ప్రజల ఇబ్బందులు పడుతూ వర్షాకాలం సమయంలో డొంక రోడ్లు బురదమయంగా ఉన్న ఎన్నో ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేసేవారు అటువంటి పరిస్థితులు చూసి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.స్థానిక నాయకులు మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ షేక్ కన్నోసాహెబ్ వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకట్రావు బొబ్బిళ్ళ వీర వెంకయ్య వేల్పుల సత్యం వేల్పుల సాంబయ్య మరియు కాంగ్రెస్ నాయకులు విన్నవించగా బీటీ రోడ్డుగా ఏర్పాటు చేసే ఉద్దేశంతో 1. 74 లక్షల రూపాయలు మంజూరు చేయించి ఈరోజు జీవో కాపీని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తొండల గోపవరం గ్రామపంచాయతీ ప్రజలు మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీమల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు మరమ్మతులు చేయించిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్




**కల్వకుర్తి.అక్టోబర్ 26.మన వార్త ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ఎక్కయిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో కర్కల్ పాడు గ్రామం మెయిన్ రోడ్డు నుండి ఎక్కయిపల్లి గ్రామం వరకు వరకు రోడ్డు మరమ్మతులు చేయించారు. ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడంవలనవాహనదారులకుప్రయాణికులుప్రమాదకరంగా మారాయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయం తెలుసుకున్న యువ నాయకులు మహేష్ యాదవ్ తన సొంత డబ్బులతో జే.సీ.బీ.ని ఏర్పాటు చేసి చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ రోడ్డుపైన చెట్లు పెరగడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వం స్పందించి రోడ్డు మరమతు చేయాలని ఈ సందర్భంగా కోరారు.గ్రామస్తులు యువకులు యువ నాయకునికి కృతజ్ఞలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిక్షపతి.నరసింహ. సురేష్. చంటి.గణేష్.శేఖర్. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కమలం వాసవి ఆలయ నిర్మాణానికి 5,18,116 విరాళం అందజేసిన గుడిశెట్టి శంకరయ్య గుప్తా



**గజ్వేల్ అక్టోబర్ 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో వైశ్య భవన్ వద్ద, వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ కమలం వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం నిర్మాణానికి బారీ విరాళం అందజేసిన గజ్వేల్ మండలం జాలిగామ వాస్తవ్యులు గుడిశెట్టి శంకరయ్య గుప్తా ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి,తాజా మాజీ కౌన్సిలర్, ఉప్పల మెట్టయ్య, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ మాట్లాడుతూ, అందరి సహాయ సహకారాలతో శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వర ఆలయం నిర్మాణం జరుగుతుందని,నేను సైతం ఆలయ నిర్మాణం లో భాగస్వామ్యం అవుతా అంటూ ముందుకు వచ్చి బారీ విరాళం 5,18,116 రూపాయలు అందజేసిన గుడిశెట్టి శంకరయ్య గుప్తా కుటుంబానికి అమ్మవారి దీవెనలు కలకాలం ఉంటాయని,ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసేవారు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు,తెలంగాణ రాష్ట్రం లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఆలయం శ్రీ కమలం వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం అని అన్నారు

# గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి )** గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించిన సంఘటన మండల పరిధిలోని దరిపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది, స్థానిక పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని దరిపల్లి గ్రామ శివారులోని హల్దీ వాగులో గుర్తుతెలియని మహిళ మృతదేహం పడి ఉంది మృతురాలు వయసు 45 నుండి 50 సంవత్సరాల మధ్య ఉంటుందని ఎస్ఐ నారాయణ తెలిపారు నలుపు రంగు జాకెట్టు ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉందన్నారు, ఎవరైనా మృతురాలను గుర్తించినట్లయితే చిన్న శంకరంపేట పోలీసులను సంప్రదించాలని సూచించారు, లేదా 8712657937 .8712657894 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ మేరకు చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల కమిటి నియామకం...



**శ్రీరంగాపురం అక్టోబర్ 26 : (మన వార్త ప్రతినిధి)** జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు ఆధ్వర్యంలో శ్రీరంగపూర్ మండల కేంద్రములో బీసీ సంఘ సమావేశం నిర్వహించి,మండల కమిటీ నియామకం చేశారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం శ్రీరంగపూర్ మండల అధ్యక్షులుగా విరాట్ మరియు జాతీయ బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడుగా రాజేష్ ను నియమించినట్టు తెలిపారు.నూతనంగా ఎన్నికైన సభ్యులు మండల పరిధిలోని బీసీల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేయాలని,భవిష్యత్ కార్యాచరణలో పాల్గొని బీసిల రిజర్వేషన్ల ప్రక్రియలో కీలకంగా పనిచేస్తూ,బీసీ ప్రజానీకాన్ని చైతన్యం చెయ్యాలని కోరారు.బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనీ,కలిసికట్టుగా అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు విరాట్,రాజేష్,విష్ణు,చరణ్ ,శివ,రాము,శోభన్ బాబు,చందు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజ సంభ ప్రతిష్ట...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కుంబాభిషేకం, అభిషేకం, ధ్వజారోహణం, కళ్యాణం, వంటి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మహిళా హెచ్ఎం పై కానిస్టేబుల్ దాడి అ ప్రజాస్వామ్యం



**చిన్న శంకరం పేట అక్టోబర్ 26 ( మన వార్త ప్రతినిధి )** మహిళా ప్రధానోపాధ్యాయురాలు పై కానిస్టేబుల్ దాడి చేయడం అప్రజా స్వామ్యం అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి బాలయ్య తెలిపారు. ఆదివారం ఆయన చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కానిస్టేబుల్ హెచ్ఎం పై దాడి చేయడం హేమమైన చర్యగా అభివర్ణించారు, ప్రజలను రక్షించవలసిన పోలీసులే విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు, దాడి చేసిన కానిస్టేబుల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అమర వీరుల స్ఫూర్తితో వాలీబాల్ పోటీలు




**జహీరాబాద్, అక్టోబర్ 26 (మన వార్త):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నేడు అక్టోబర్ 27 సోమవారం వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. యువతలో క్రీడ స్ఫూర్తి పెంపొందించడం కొరకు జహీరాబాద్ పురపాలక సంఘం పరిది అల్లీపూర్ ఎంఆర్ హెచ్ఎస్ క్రీడా మైదానంలో సోమవారం ఉదయం 7 గంటలకు పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడను ప్రారంభించబడుతుందని పేర్కొన్నారు. జహీరాబాద్ మండల స్థాయిలో జరిగే ఈ వాలీబాల్ పోటీలలో పాల్గొనాలని అనుకునే వారు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కి 87126 56763, 98660 01915, 97018 94126, 99892 18299 ఫోన్ లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు. పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికి ఆర్థికపరమైన రివార్డ్, ఇతర బహుమతులు ఇవ్వబడినని పేర్కొన్నారు.

## మా వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం




**గంభీరావుపేట అక్టోబర్ 26 మన వార్త ప్రతినిధి.**కామారెడ్డి వైద్యులు డాక్టర్ షేక్ మక్బూల్ అలీ ఎండి అనస్తీసియా, డాక్టర్ షమీనా మహమ్మద్ ఎండి జనరల్ ఫిజీషియన్ లా కుమారుడు షేక్ జిసాన్ అలీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు పంపిణీ చేశారు. సుమారు 50 వేల రూపాయల విలువగల మందులు టానిక్స్ టాబ్లెట్లు వృద్ధులకు అందించారు. దీనితోపాటు 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మక్బుల్ మాట్లాడుతూ మా గురువుగారైన నరసయ్య సార్ అందిస్తున్న వృద్ధుల సేవా కార్యక్రమములో నాకు వారి శిష్యుడిగా అవకాశం కలిగినందుకు ఆనందంగా ఉ ఒదన్నారు. కామారెడ్డి నుండి వచ్చి మా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైద్య సేవలు చేసి మానవత్వాన్ని చాటినందుకు అభినందనలతో పాటు ఆశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మల్లు గారి నరసయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు

## లీలా గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

**రామయంపేట అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి)**
రామాయంపేట మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో లీలా గ్రూప్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య



శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో షుగర్, బిపి, థైరాయిడ్, తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. రోగులను డాక్టర్ మోహన్ నాయక్ స్వయంగా పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్ మాట్లాడుతూ లీలా గ్రూప్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వర్షాలు అధికంగా కురిసిన సమయంలో పేదవారికి టాపర్లు, నిత్యవసర సరుకులు కూడా అందించడం జరిగిందని గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల ఎక్కువగా ఉంటారనే ఉద్దేశంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందని, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కరికే విద్యాసాగర్, మామిడి సిద్ధిరాములు, కాంగ్రెస్ కమిటీ గ్రామ అధ్యక్షుడు గడ్డం సురేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి సతీష్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రశాంత్, చాకలి భీమయ్య, గణేష్ నాయక్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి నుంచి తీసుకోవడంలో గొప్పేముంది ఒకరికి ఇవ్వడంలోనే ధన్యత ఉంది



**–సామాజిక సేవకుడు లంకా కొండయ్య...**

**మధిర,అక్టోబర్ 26(మనవార్త)**సాటి మనిషికి సాయం చేసే గుణం అందరికీ ఆ దేవుడు ఇవ్వడు.కొందరికే ఆ గుణాన్ని ఇస్తాడు.అది దేవుడిచ్చిన వరం అనే చెప్పాలి.సహాయం చేసే గుణం ఉన్న ఆ కొందరిలో మధిర పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు ఆశా మిత్ర లంకా కొండయ్య ఒకరు.కొండయ్య ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం,కష్టాల్లో ఉన్న వారికి చేతనైనంత సాయం చేయండి లేదా దాతలు సహకారంతో కష్టాల్లో ఉన్న వారికి సహాయం అందించి అండగా నిలబడతాడు.కొండయ్య దెందుకూరు పీహెచ్సీలో ఆరోగ్య పర్యవేక్షకుడిగా ఉద్యోగం చేస్తూనే మరోవైపు సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.అంతేకాకుండా మధిరలో మహాత్మా గాంధీ పాత బట్టల కేంద్రాన్ని స్థాపించిన కొండయ్య ఆ కేంద్రం ద్వారా ఉపయోగకరంగా ఉండే బట్టలను దాతలు వద్ద నుండి స్వీకరించి నిరుపేదలకు ఆ బట్టల్ని అందిస్తున్నారు.ఒకరి నుంచి తీసుకోవడంలో గొప్పేముంది... ఒకరికి ఇవ్వడంలోనే ధన్యత ఉంది అని భావించే వ్యక్తి కొండయ్య.నిరుపేదలకు చేసే సేవా కార్యక్రమాలకి మధిర మండల ప్రజలందరూ అండగా ఉండాలని సహాయ సహకారాలు అందించాలని కొండయ్య మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి...



**–గాదె గునసాగర్...**

**జమ్మికుంట, అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి):**కర్నూలు బస్సు ప్రమాదంలో మరణించిన ప్రయాణికులకు ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గునసాగర్ ఒక ప్రకటన ద్వారా తన ప్రగాఢ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషయం, ఈ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అలాగే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పేకాట స్థావరం పై దాడి చేసిన ఎస్ఐ



**జహీరాబాద్, అక్టోబర్ 26 (మన వార్త):** జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పేకాట స్థావరం పై దాడి చేసి 5 గురిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ ప్రకటించిన వివరాల ప్రకారం జహీరాబాద్ పట్టణ పోలీసులు నిన్న 25 అక్టోబర్ 2025 నాడు జహీరాబాద్ పట్టణం అర్యనగర్ కాలనీ వడ్డే నర్సింలు ఇంటి ప్రక్కన గల ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేశారు. వారి వద్ద నుండి 5,380:00 రూపాయలు నగదు, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తిసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

## సత్తుపల్లిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా

**–4,611 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత...**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 26 (మనవార్త ప్రతినిధి):**సింగరేణి సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ మైదానంలో ఆదివారం మెగా ఉద్యోగ మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఇ & ఎం) తి. తిరుమలరావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్ర???వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళా స్టాళ్లను అతిథులు ప్రారంభించారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సత్తుపల్లిలో ఇంత పెద్ద స్థాయిలో ఉద్యోగ మేళా నిర్వహించిన సింగరేణి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ప్రేరణనిచ్చిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే డా. రాగమయి తెలిపారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం హైదరాబాదు నుండి 66 ప్రైవేట్ సంస్థలను సత్తుపల్లికి రప్పించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. యువత స్థానిక స్థాయిలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.ఎంపీ రఘురామ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారుసింగరేణి సంస్థ డైరెక్టర్ తిరుమలరావు మాట్లాడుతూ, చైర్మన్ ఎన్. బలరాం సూచనలతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. నిరుద్యోగ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి మేళాలు ఉపకరిస్తాయని చెప్పారు.కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, ఎమ్మెల్యే డా. రాగమయి, దయానంద్ విజయకుమార్ విజ్ఞప్తితో సింగరేణి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో ఈ మేళా నిర్వహించామని తెలిపారు. అనుభవం లేని యువతకూ ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు.మొత్తం 11,500 మంది ఆన్లైన్, 2,818 మంది ఆఫ్లైన్గా నమోదు చేసుకొని మొత్తం 14,318 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. వీరిలో 4,611 మందికి తక్షణ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్య అతిథులు, విశిష్ట అతిథులు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు సింగరేణి సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జి.వి. కోటిరెడ్డి, డిప్యూటీ జీఎం జి.వి. మోహన్రావు, ప్రాజెక్టు అధికారులు ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ఎం.వి. నరసింహారావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్నిసైతం ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి...



**రామాయంపేట అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి )**
రామాయంపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో అకాల వర్షాలకు ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది, అకాల వర్షంతో ఓవైపు ధాన్యం తడవడంతో ఇబ్బంది పడుతున్న రైతులు మరోవైపు కోతుల బెడద వల్ల రైతులు నానా తంటాలు పడుతున్నారు, ధాన్యంపై కప్పేందుకు టార్పాలిన్లు లేక అవస్థలు పడుతున్నామని ఆరుగాలం కష్టపడి పండించిన పంట తూకం చేసే సమయంలో అకాల వర్షం వల్ల పూర్తిగా తడిసి ముద్దయింది, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, కోతుల బెడదనుండి రక్షించాలని వారు వేడుకుంటున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు టార్పాలిన్ ల కొరత లేకుండా చూడాలని, ధాన్యాన్ని వెంట వెంటనే తూకం చేసుకొని రైస్ మిల్లులకు తరలించాలని రైతుల కోరుతున్నారు. అధికారులు స్పందించి కోతులను తరలించేందుకు కృషి చేయాలని కోతుల బెడద వల్ల రైతులు ధాన్యం కుప్పల వద్ద ఉండాలన్న భయభ్రాంతులకు గురవుతున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## మధిర రామాలయం ప్రాంగణంలో పురాతన రాయి...

**–పరిశీలించిన పురావస్తు శాస్త్రజ్ఞులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి...**
**–సుమారు 5 కోట్ల సంవత్సరాలు వయసు ఉన్న దారుశిలాజంగా గుర్తించిన పురావస్తు శాస్త్రజ్ఞులు శివనాగిరెడ్డి...**
**–శిలను విస్తృత పరిశీలన కోసం హైదరాబాద్ ల్యాబ్ కు పంపిన ఆలయ పునర్నిర్మాణ కమిటీ...**

**మధిర, అక్టోబర్ 26( మన వార్త)**మధిర రైల్వే స్టేషన్ వద్ద ఉన్న రామాలయాన్ని పునర్నిర్మాణం చేసేందుకు ఆలయ కమిటీ, పట్టణ



ప్రముఖులు, రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా ఆదివారం ఆలయాన్ని పునర్నిర్మానంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గురించి సూచనలు సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ వాస్తు శిల్పి అమరావతి బుద్ధ విహార సీఈవో తెలంగాణ రాష్ట్ర నాగార్జున బుద్ధవనం ప్రాజెక్ట్ మాజీ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మధిర రైల్వే రామాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న ఒక పురాతన రాయిని ఆయన పరిశీలించారు. ఆ రాయి సుమారు ఐదు కోట్ల సంవత్సరాల వయసు ఉంటుందని, దానిని దారుశిలజంగా అంటారని ఆయన వివరించారు. అతి పురాతనమైన ఈ రాయిని విస్తృత పరిశీలన కోసం హైదరాబాదుకు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన మధిర రైల్వే రామలయం వద్ద ఐదు కోట్ల సంవత్సరాల వయసు కలిగిన రాయి కనిపించడం పట్ల ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కోనా జనార్దన్ రావు, మల్లాది వాసు, సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, కటికల సీతారాం రెడ్డి, కర్నాటి రామారావు, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస మిత్రుల ద్వితీయ వార్షికోత్సవం...



**–ఏక తాటి పైకి 3000 మంది శ్రీనివాసులు...**

**చందుర్తి, అక్టోబర్ 26, మన వార్త** కరీంనగర్ వేదికగా పీవీ ఆర్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో శ్రీనివాస్ పేరు గల వారంతా శ్రీనివాస మిత్రుల ద్వితీయ వార్షికోత్సవానికి హాజరయ్యారు .మొదటి వార్షికోత్సవ కార్యక్రమం జగిత్యాల జిల్లా లో జరగగా, రెండవ వార్షికోత్సవ కార్యక్రమం కరీంనగర్ లో అట్టహాసంగా ఆదివారం జరిగింది. ఉ మ్మడి కరీంనగర్ జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన వుట్కూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీనివాస్ ల ఆత్మీయ కలయిక అపూర్వ సమ్మేళనం గా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వుట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం శ్రీనివాస్ పేరుతో 20 మందితో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఆ పేరు గల వారిని అందులో చేర్చానని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు 5000 మంది శ్రీనివాసులు ఆ గ్రూపుల్లో జాయిన్ అయ్యారు. తెలంగాణ శ్రీనివాసుల సేవా సమితి ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారికి, ఆర్థికంగా చితికిపోతున్న వారికి వెన్నుదన్నుగా నిలిచేలా కార్యాచరణ రూపొందించమన్నారు. ఈ కార్యక్రమం లో దాదాపు 1800 మందికి పైగా తలసేమియా బాధితల కోసం రక్తదానం చేశారు. రక్త ధానమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలుపుతూ,కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి శ్రీనివాస్ కి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.

# నేటినుంచి శివాలయంలో ఉసిరి చెట్టు కింద బోజనాలు...




**జమ్మికుంట, అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి):**కార్తీక మాసం తెలుగు వారికి ఆధ్యాత్మిక మాసం,శివకేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే మాసం ఈ మాసం అనగానే తులసి పూజ,ఉసిరి కింద దీపం,బోజనాలు గుర్తుకొస్తాయి.పర్యావరణానికి మేలు చేసే వృక్షాలను దేవతా మూర్తులుగా భావించి కొలుస్తారు.అందుకే అత్యంత విశిష్టమైన తులసి తోపాటు ఉసిరికి కూడా కార్తీక మాసంలో ప్రాధాన్యత ఇస్తారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైనా భోజనం చేయాలన్నది సంప్రదాయం. కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు,లక్ష్మి దేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది పురాణాలు చెబుతున్నాయి. ఉసిరిని భూమాత గా కొలుస్తారు.పట్టణంలోని శివాలయం ( బొమ్మల గుడి)లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ఉసిరి బోజనాలు భక్తులకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సారికూడ ఉసిరి బోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మాసంలో నాలుగు సోమవారాలు రాత్రి నక్షత్రాలు చూసిన తరువాత భైరవునికి అన్నప్రసాదం పెట్టిన తరువాత భక్తులకు భోజనాలు పెట్టనున్నట్లు తెలిపారు.దాతల సహకారంతో వారానికి రెండు వేలకు పైగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు భక్తులకు సేవాసమితి సభ్యులు తెలిపారు.

# నేడు ఈరన్ శారద దశదినకర్మ..



**శేరిలింగంపల్లి అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి)**నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ కు చెందిన ఈరన్ శారద అను వ్యక్తి 19-10-2025 నాడు మరణించారు. కాగా నేడు తేదీ 27-10-2025 సోమవారం నాడు మధ్యాహ్నం 12:30 నీ "ల కు తాను దశదినకర్మ కార్యక్రమాన్ని మాదాపూర్ లో నీ మా గృహ స్థలం నందు కార్యస్థలం జరుగుతుందని ఈరన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తెలిపారు.

# ఘనంగా తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు...



**-ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న....**
**-ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం...**


**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 26, మనవార్త.**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు వివిఆర్ బ్యాంకట్ హాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ గోగుల సరిత,బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొనగా పలు మున్సిపల్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తుంగతుర్తి రవిని ఘనంగా సన్మానించి, గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తుంగతుర్తి రవి పిలుపుమేరకు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూల బొకేలు కాకుండా నోటు పుస్తకాలు, పెన్నులు బహుమతిగా అందించడం విశేషం. అనంతరం ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మూడు ఇసుక కాంట్రాక్టర్లు పట్టివేత

**జమ్మికుంట, అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి):** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు. సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తూ ఉండగా మానేరు వాగునుండి తనగుల గ్రామం వద్ద అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారని పక్కా సమాచారంతో రాగా ఫిర్యాది తన సిబ్బందితో తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక కాంట్రాక్టర్ల ను పట్టుకొని కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికీ చెందిన పుల్ల సురేష్, నేదురి ప్రశాంత్,దండే బోయిన రాజు, బొచ్చు రాజ్ కుమార్,బొచ్చు వెంకటయ్య లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మారుతున్న కుటుంబ వ్యవస్థలు మరియు వ్యక్తివాదం పెరుగుదల..

## మానవ సంబంధాల లోతు తగ్గిపోతోందన్నది వాస్తవం




భారతీయ సంస్కృతి శతాబ్దాలుగా కుటుంబ బంధాలపై ఆధారపడి నిలిచింది. సంయుక్త కుటుంబం అనే వ్యవస్థ కేవలం జీవన విధానం కాదు, అది విలువలతో, సాంస్కృతిక పరంపరలతో కూడిన జీవన పాఠశాల. పితామహుడు, పితామహి, తల్లిదండ్రులు, పిల్లలు, మనవళ్లు ఈ తరాల సమాహారం సామాజిక స్థిరత్వానికి మూలాధారం. ఒకరికొకరు ఆధారం, సాయం, సానుభూతి ఇవన్నీ సంయుక్త కుటుంబ జీవనంలో సహజ లక్షణాలుగా కనిపించేవి. కానీ ఆధునిక యుగంలో ఈ వ్యవస్థ శీఘ్రంగా మారిపోతోంది. పట్టణీకరణ, విద్య, వృత్తి అవకాశాలు, సాంకేతిక అభివృద్ధి ఇవన్నీ కుటుంబాలను చిన్నచిన్న యూనిట్లుగా విభజించాయి. ఇప్పుడు న్యూక్లియర్ ఫ్యామిలీ అనే పదం భారతీయ సమాజంలో కొత్త సర్వసాధారణంగా మారింది. ఈ మార్పుకు కారణాలు అనేకం ఉన్నప్పటికీ, ప్రధానమైనది ఆర్థిక స్వాతంత్ర్యం మరియు వ్యక్తిగత ఆశయాలు. విద్యావంతులైన యువత ఉద్యోగాల కోసం పట్టణాలు, విదేశాలు చేరుతున్నారు. తల్లిదండ్రుల నుంచి వేరుగా నివసించడం తప్పనిసరైపోతోంది. ఇదే సమయంలో మహిళలు కూడా విద్య, ఉద్యోగాల ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధిస్తున్నారు. ఫలితంగా కుటుంబ నిర్ణయాలు ఇప్పుడు ఒకరిపై ఆధారపడేవి కాకుండా, పరస్పర చర్చలపై ఆధారపడుతున్నాయి. ఇది సమానత్వం వైపు దారి తీసినప్పటికీ, కుటుంబ సమయానికి, పరస్పర భావోద్వేగానికి తక్కువ ప్రాధాన్యం రావడం గమనార్హం. ఇద్దరి కెరీర్ ఒత్తిడులు, వేగవంతమైన నగరజీవనం, డిజిటల్ డిస్టర్బెన్సెస్ ౹ ఇవన్నీ కలిపి కుటుంబ సంభాషణలను నెమ్మదిగా మింగేస్తున్నాయి.వ్యక్తివాదం ఈ సమాజ మార్పులో ప్రధాన భూమిక పోషిస్తోంది. "నా జీవితం నా నియంత్రణలో ఉండాలి" అనే భావన ఆధునిక తరానికి బలమైన సూత్రంగా మారింది. వ్యక్తి స్వేచ్ఛ, వ్యక్తిగత అభిరుచి, స్వయం నిర్ణయం ౹ ఇవన్నీ సమాజంలో కొత్త విలువలుగా స్థిరపడ్డాయి. ఇది ఒకవైపు వ్యక్తి అభివృద్ధికి దోహదం చేస్తే, మరోవైపు సామాజిక సమిష్టి భావనను సవాలు చేస్తోంది. ఒకప్పుడు "మన కుటుంబం" అన్న భావన బలంగా ఉండేదిబీ ఇప్పుడు "నేను" అన్న భావన ప్రధాన స్థానాన్ని దక్కించుకుంది. ఈ మార్పు సహజమైనదే అయినప్పటికీ, దీని వల్ల మానవ సంబంధాల లోతు తగ్గిపోతోందన్నది వాస్తవం.ఈ వ్యక్తివాద జీవనశైలిలో వృద్ధుల పరిస్థితి అత్యంత సున్నితమైన అంశం. ఒకప్పుడు పెద్దవారు కుటుంబానికి దిక్సూచిలా ఉండేవారు. వారి అనుభవం, సలహాలు కుటుంబ నిర్ణయాల్లో కీలకమై ఉండేవి. కానీ ఇప్పుడు పెద్దల స్థానంలో సాంకేతిక పరిజ్ఞానం, ఆన్లైన్ సలహాలు వచ్చేశాయి. అనేక వృద్ధులు ఒంటరితనంలో జీవిస్తున్నారు. పిల్లలు విదేశాల్లో, ఉద్యోగాల కోసం ఇతర పట్టణాల్లో ఉండటం వల్ల వారితో సంభాషణలు తగ్గిపోతున్నాయి. ఇది కేవలం కుటుంబ సమస్య కాదు, సమాజంలోని మానవ విలువలు ఎలా మారుతున్నాయన్న దానికి ప్రతిబింబం. పిల్లల పెంపకంలో కూడా ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు పెద్దవారితో గడిపే సమయం పిల్లల విలువల రూపకల్పనలో కీలకమై ఉండేది. ఇప్పుడు ఆ పాత్రను గాడ్జెట్లు తీసుకున్నాయి. తల్లిదండ్రుల సమయాభావం, ఒత్తిడి కారణంగా పిల్లలు టెలివిజన్, మొబైల్, సోషల్ మీడియాతో ఎక్కువగా గడుపుతున్నారు. ఫలితంగా వ్యక్తిత్వ వికాసం కన్నా వినోదం, ప్రదర్శన, సాంకేతిక మోజు ప్రధానమవుతోంది. ఈ దిశగా వెళ్తున్న సమాజం తన సంస్కృతి, పండుగల ఉత్సాహం, ఆచారాల పరంపరను కూడా కోల్పోతున్నది.అయితే వ్యక్తివాదం అంతా ప్రతికూలం కాదని గుర్తించాలి. ఇది వ్యక్తి ఆత్మవిశ్వాసాన్ని, స్వతంత్ర ఆలోచనను పెంపొందిస్తుంది. మహిళలు, యువత తమ నిర్ణయాలు తాము తీసుకోవడం సామాజిక సమానత్వానికి మార్గం చూపుతోంది. వ్యక్తివాదం వల్ల సమాజంలో కొత్త ఆవిష్కరణలు, సృజనాత్మకత, సామాజిక సంస్కరణలు పుడుతున్నాయి. కానీ అదే వ్యక్తివాదం కుటుంబ బంధాలను, సమాజ బలాన్ని దెబ్బతీయకూడదు. స్వేచ్ఛ, బాధ్యత రెండూ సమతుల్యంగా ఉండాలి.ప్రస్తుత కాలంలో సాంకేతికత ఈ వ్యక్తివాదానికి బలమైన తోడ్పాటుగా నిలుస్తోంది. సోషల్ మీడియా మన సంబంధాల నిర్వచనాన్ని పూర్తిగా మార్చేసింది. ఒకప్పుడు కుటుంబం, స్నేహితులు, పొరుగు వాళ్లతో గడిపే సమయాన్ని ఇప్పుడు డిజిటల్ స్క్రీన్లు ఆక్రమించేశాయి. వాస్తవ జీవనంలో మనుషుల మధ్య దూరం పెరిగి, వర్చువల్ ప్రపంచంలో సమీపం పెరగడం అనేది విరుద్ధమైన వాస్తవం. ఈ మార్పు మన మానసిక ఆరోగ్యంపైనా, సామాజిక చైతన్యంపైనా ప్రభావం చూపుతోంది.సమాజం అనేది వ్యక్తుల సమాహారం. ప్రతి వ్యక్తి స్వతంత్రంగా ఎదగడం అవసరం కానీ, అదే సమయంలో "మన" అనే భావన కాపాడుకోవడం మరింత ముఖ్యమైంది. కుటుంబం మనకు కేవలం రక్త సంబంధం కాదు. అది భావోద్వేగపు ఆశ్రయం. ఆధునికతను స్వీకరించేటప్పుడు విలువలను కోల్పోకపోవడం మన సమాజ స్థిరత్వానికి కీలకం. వ్యక్తివాదం మనకు దిశ చూపాలి గాని, దారితప్పించకూడదు. ఈ సమతుల్యతే నూతన భారత సమాజం నిలదొక్కుకునే బలం.



# పాదాల్లో వాపు కనిపిస్తుందా...




పాదాల వాపు అనేది ఒక సాధారణ సమస్య. కానీ అది అప్పుడప్పుడు సంభవిస్తే మాత్రమే. కానీ ఇది ప్రతిరోజూ లేదా తరచుగా జరగడం అనేక రకాల సమస్యల లక్షణం కావచ్చు. సాధారణ సందర్భాల్లో రక్త ప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కాళ్ళలో వాపు మొదలవుతుంది. అంతేకాకుండా ఇది తరచుగా శారీరక లేదా మానసిక సమస్యలకు సంకేతం అంటున్నారు నిపుణులు. అలాగే ఈ కాళ్ళలో వాపు మూత్రపిండాల వ్యాధి కారణంగా కూడా ఉంటుందంటున్నారు. కొంతమందిలో ఇది గుండె జబ్బులకు కూడా సంబంధించినది. అందువల్ల మీ పాదాలలో వాపు సమస్య ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని వెంటనే సంప్రదించాలంటున్నారు నిపుణులు.ఆర్థరైటిస్.. పెరుగుతున్న వయస్సుతో ప్రజలు ఆర్థరైటిస్ సమస్యను అభివృద్ధి చేస్తారు. దీని కారణంగా పాదాలలో నొప్పి, వాపు వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అనారోగ్య సిరలు.. అనారోగ్య సిరలు విస్తరించిన సిరలు. ఇది శరీరంలోని ఏదైనా నరాల పై ప్రభావం చూపుతుంది. కానీ ఇది పాదాలు లేదా కాలి వేళ్లను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ఈ సిరలు కాళ్ళలో వాపు, నొప్పిని కలిగిస్తాయి. గుండె సమస్యలు.. నెమ్మదిగా గుండె కొట్టుకోవడం, పనితీరు తగ్గడం వంటి గుండె సమస్యలు గుండె జబ్బులు, కాళ్ళలో వాపునకు దారితీస్తాయి. మూత్రపిండాల వ్యాధి.. కిడ్నీ వ్యాధికి అతి ముఖ్యమైన సంకేతం కాళ్లలో వాపు. సోడియం తగిన మోతాదులో కిడ్నీలకు చేరినప్పుడు కిడ్నీలు సరిగా పనిచేయక కాళ్లు వాచిపోతాయి. కాలేయ వ్యాధి.. కాలేయ వ్యాధి, సిర్రోసిస్ వంటివి శరీరంలో ద్రవం పేరుకుపోవడానికి కారణమవుతాయి. దీని వలన కాళ్ళలో వాపు వస్తుంది.

# వేసవిలో డయాబెటిక్ పేషెంట్లలో
## షుగర్ లెవెల్ ఎందుకు పెరుగుతుంది ?



వేసవి కాలం మధుమేహ రోగులకు హాని కలిగిస్తుంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతతో షుగర్ స్థాయిలు పెరిగే ప్రమాదం కూడా ఉంది. చక్కెర స్థాయి పెరగడం వల్ల కిడ్నీ, కాలేయం, గుండెకు సంబంధించిన అనేక సమస్యలు వస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే సాధారణ వ్యక్తుల కంటే డయాబెటిక్ పేషెంట్లు వేడికి ఎక్కువగా గురవుతారు. అలాంటి పరిస్థితిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. దీని గురించి నిపుణుల ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. వైద్యుల ప్రకారం శరీరంలో నీరు లేకపోవడం వల్ల వేసవిలో షుగర్ స్థాయి పెరగడం ప్రారంభమవుతుంది. అధిక ఉష్ణోగ్రత కారణంగా శరీరం ఎక్కువగా చెమట పడుతుంది. ఇది నీటి నష్టానికి దారి తీస్తుంది. అంతే కాదు సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం వల్ల కూడా చక్కెర స్థాయి ప్రభావితమవుతుంది. అటువంటి పరిస్థితిలో ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం కొన్ని ముఖ్యమైన అలవాట్లను పాటించాలి. వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం. వేసవిలో డైట్..పుష్కలంగా నీరు తాగాలి – మధుమేహ వ్యాధిగ్రస్తులు వేసవిలో తమను తాము హైడ్రేట్ గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీంతో షుగర్ లెవెల్ అదుపులో ఉంటుంది. అందువల్ల నీరు ఎక్కువగా తాగాలి. పెరుగు – పెరుగు, పెరుగుతో చేసిన వస్తువులను తినండి. ఇది డయాబెటిక్ రోగులకు మేలు చేస్తుంది. అయితే పెరుగులో పంచదార వేయకూడదని గుర్తుంచుకోండి. సీజనల్ ఫ్రూట్స్ – డయాబెటిక్ పేషెంట్లు తమ ఆహారంలో పుచ్చకాయ, బొప్పాయి, మామిడి వంటి సీజనల్ పండ్లను తప్పనిసరిగా చేర్చుకోవాలి. వీటిలో పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో నీటి కొరత ఏర్పడదు. అయితే వాటిని ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు.

# స్మార్ట్ ఫోన్ పక్కన లేకపోతే నిద్ర పట్టడం లేదా?



ప్రస్తుతం ఫోన్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయింది. బంధాలు, బంధుత్వాలు వదులుకోవడానికైనా సిద్ధపడుతున్నారు కానీ, స్మార్ట్ ఫోన్ వాడటం మాత్రం ఆపేయడం లేదు. అంతలా ఫోన్‌కు అడెక్ట్ అయిపోయారు. ఉదయం లేచిదంటే, నైట్ పడుకునే వరకు చేతిలో ఫోన్. వీరు వారు అనే తేడా లేకుండా.. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఇదే దారిలో వెళ్తున్నారు. స్మార్ట్ ఫోన్‌ను అతిగా యూస్ చేయకూడదు, ఆరోగ్యానికి అది మంచిది కాదు అని ఎంత మంది ఎన్ని చెప్పినా వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా రాత్రి పడుకునే సమయంలో కూడా దానిని తలకు దగ్గరగా లేదా, పక్కనే పెట్టుకొని పడుకుంటున్నారు. అయితే ఇది ఆరోగ్యానికి చాలా హానికరం అంటున్నారు నిపుణులు. స్మార్ట్ ఫోన్ పక్కలోనే పెట్టుకొని పడుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉన్నదంటున్నారు. కాగా, ఆ సమస్యలు ఏంటో ఇప్పుడు చూద్దాం. స్మార్ట్ ఫఒన్ నుంచి వచ్చే నీలి కాంతి అనేది మెలటోనిన్ అనే హార్మోన ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీని వలన నిద్రలేమి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అంతే కాకుండా మొబైల్ రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తుంది. ఇది క్యాన్సర్ కారకమని, దీని వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అందువలన నైట్ టైమ్‌లో మొబైల్ ఫోన్‌కు చాలా దూరంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తుంది. అంతే కాకుండా స్మార్ట్ ఫోన్ పక్కనే పెట్టుకొని పడుకోవడం వలన నరాల బలహీనత. నడుము నొప్పి, మెడ నొప్పి, క్యాన్సర్, చెవుడు, మెదడులో రేడియేషన్ వలన ప్రాణాంతకమైన గ్లియోమో అనే కణితులు ఏర్పడటం ఇది మెదడు క్యాన్సర్‌కు దారితీయడం లాంటిది జరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందువలన సాధ్యమైనంత వరకు స్మార్ట్ ఫోన్‌కు చాలా దూరంగా ఉండాలని వారు చెబుతున్నారు.

# బెల్లం, పెరుగు కలిపి తింటున్నారా?



కొందరు డిఫరెంట్ డిఫరెంట్ టేస్టులను ఇష్టపడుతుంటారు. టీ తో పాటు కొందరు బిస్కెట్లు తింటే కొందరు ఏకంగా స్వీట్లు కూడా తింటారు. స్వీట్ టీ కాంబినేషన్ మీకు నచ్చుతుందా? కానీ కొందరికి ఈ కాంబో చాలా ఇష్టం. ఇదిలా ఉంటే కొందరికి పెరుగు బెల్లం కాంబినేషన్ ఇష్టం. దీని వల్ల ప్రయోజనాలు కూడా మెండేనండోయ్..బెల్లం, పెరుగులో దాగివున్న పోషకాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోవడమే కాదు ఇప్పుడే తినాలి అనుకుంటారు. ఈ రెండింటి కలయిక రక్తహీనత సమస్యకు చెక్ పెడుతుంది. ఈ కాంబినేషన్ ఇమ్యూనిటి పవర్‌ను పెంచేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. ఆరోగ్యానికి అవసరమైన అనేక వ్యాధుల నుంచి శరీరానికి ఉపశమనం కలిగిస్తుంది. ఇక బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయనేది తెలిసిందే. ఇది ఆరోగ్యానికి అవసరమైన కాల్షియం, ఫాస్ఫరస్‌ల మిశ్రమం. మీరు ఒకవేల రోగనిరోధక శక్తి లేక బలహీనంగా ఉంటే, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నా.. పెరుగు, బెల్లం తీసుకుంటే చాలు. రోగనిరోధక శక్తి ఇట్టే వస్తుంది.. జలుబు, దగ్గు వంటి వ్యాధులను నివారిస్తుంది ఈ కాంబినేషన్. మీరు రక్తహీనతతో బాధపడుతుంటే పెరుగు, బెల్లం కలిపి రోజూ తింటే శరీరంలో రక్తం పెరిగి రక్తహీనత సమస్య దూరమవుతుంది. జీర్ణవ్యవస్థ సరిగా పని చేయనప్పుడు మలబద్ధకం, కడుపు ఉబ్బరం, వాంతులు వంటి సమస్యలు సర్వసాధారణంగా వస్తుంటాయి. పెరుగు, బెల్లం రోజూ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా మెరుగుపడుతుంది అంటారు నిపుణులు. బరువు ఎక్కువ ఉన్న వారు కూడా మీ రోజువారీ ఆహారంలో పెరుగు, బెల్లం కలుపుకుని తినటం మంచిది. పెరుగు బెల్లం కలిపి తింటే కడుపు ఫుల్ గా ఉన్న ఫీలింగ్ వస్తుంది. దీని వల్ల మీకు ఆకలి కూడా వేయదు. అందుకే బరువు పెరిగే అవకాశం కూడా చాలా తక్కువే ఉంటుంది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..పెరుగులో బెల్లం కలిపి తీసుకోవడం వల్ల మహిళలకు పీరియడ్స్ నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు పీరియడ్స్ సమయంలో దీన్ని తినడం వల్ల కడుపు తిమ్మిర్ల నుంచి కూడా దూరంగా ఉండవచ్చు.

# ఎండాకాలం పాలు తాగితే...



పాలు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి ఎంతో ముఖ్యమైన అనేక రకాల పోషకాలు పాలలో ఉంటాయి. పాలు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా పాలు తాగడం వల్ల ఎముకలకు బలాన్ని ఇస్తాయని చిన్నప్పటి నుంచి ఇప్పటి వరకు వింటూనే ఉంటాం. అయితే వేసవిలో పాలు తాగితే పొట్టకు వేడి చేస్తుందని, ఎండాకాలంలో పాలు తాగడం పూర్తిగా మానేసేవాళ్ళు కొందరు ఉంటారు. ఈ రోజు మనం వేసవిలో పాలు తాగడానికి సరైన మార్గం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, కడుపులో ఎసిడిటీని కలిగించే అవకాశం ఉన్నందున, ఖాళీ కడుపుతో పాలు ఎప్పుడూ తాగకూడదు. మీరు ఎప్పుడైనా ఖాళీ కడుపుతో పాలు తాగుతున్నట్లయితే, ఖచ్చితంగా దానితో ఏదైనా నట్స్ తినండి. ఇది మీ కండరాలను బలపరుస్తుంది. వేసవిలో, చల్లని పాలు తాగడం ద్వారా మీ రోజును ప్రారంభించండి. ఎందుకంటే వేడి పాలు తాగడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. అందుకే వేసవిలో వేడి పాలకు బదులుగా చల్లని పాలు తాగాలి. ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. చలికాలంలో గోరువెచ్చని పాలు తాగాలి. ఇలా చేయడం వల్ల రోజంతా ఎనర్జిటిక్ గా ఉంటారు. వ్యాయామం తర్వాత, ఎక్సర్‌సైజ్ సమయంలో పొరపాటున కూడా పాలు తాగవద్దు. అలా కాకుండా మీ వ్యాయామం పూర్తైన అరగంట తర్వాత మాత్రమే పాలు తాగాలి. దీంతో శరీరానికి పుష్కలమైన పోషకాలు అందుతాయి. మీకు జలుబు లేదా ఫ్లూ ఉంటే, పొరపాటున కూడా చల్లని పాలు తాగవద్దు. అటువంటి పరిస్థితిలో గోరువెచ్చని, వేడి పాలు తాగాలి. దీంతో మీరు గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందుతారు. అలాగే, రాత్రి నిద్రపోయే ముందు పాలు తాగే అలవాటు ఉంటే చలికాలంలో తప్పనిసరిగా గోరువెచ్చని పాలు తాగాలి. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది . చలి నుండి రక్షిస్తుంది. వేడి పాలు జీర్ణ సమస్యలు, కడుపు నొప్పి, గ్యాస్ నుండి దూరంగా ఉండటానికి సహాయపడుతుంది. మీకు నిద్రలేమి ఉంటే, రాత్రిపూట గోరువెచ్చని పాలు తీసుకోండి. పాలలో ఉండే అమినో యాసిడ్లు సెరోటోనిన్ , మెలటోనిన్‌లను నియంత్రించి శరీరానికి నిద్రను దగ్గర చేస్తాయి. చల్లటి పాలు తాగడం వల్ల శరీరం క్యాల్షియం ఎక్కువగా గ్రహిస్తుంది. అయితే నిద్రకు ఉపక్రమించే ముందు చల్లని పాలు తాగకపోవడమే మంచిది. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. మీకు జలుబు ఉంటే, చల్లని పాలు తాగవద్దు, దాని వల్ల కఫం, జలుబు ,దగ్గు వస్తుంది. పాలలో లాక్టోస్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. అందుకే పాలు తాగినప్పుడల్లా రాత్రి లేదా ఉదయం తాగండి. మధ్యాహ్నం పొరపాటున కూడా పాలు తాగకూడదని చెబుతున్నారు.

# 'అఖండ 2' నుండి 'బ్లాస్టింగ్ రోర్' గ్లింప్స్ విడుదల: ఊహాకు అందదు!




హైదరాబాద్ : నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'అఖండ 2' నుండి ఇటీవల విడుదలైన చిన్న టీజర్ (గ్లింప్స్) అభిమానులను ఒక ఊపు ఊపేసింది. 'బ్లాస్టింగ్ రోర్' పేరుతో విడుదల చేసిన ఈ గ్లింప్స్, అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా బాలకృష్ణ మార్క్ మాస్ ఎలిమెంట్స్‌తో నిండి ఉంది. కేవలం కొన్ని సెకన్ల నిడివి ఉన్నప్పటికీ, ఈ టీజర్ సినిమాపై హైప్‌ను అమాంతం పెంచింది. ఈ గ్లింప్స్‌లో బాలకృష్ణ పవర్-ప్యాక్డ్ డైలాగ్‌తో కనిపించారు. "ఏ సౌండ్‌కు నవ్వుతానో.. ఏ సౌండ్‌కు నరుకుతానో నాకే తెలియదు కొడకా.. ఊహక్కూడా అందదు!" అంటూ బాలకృష్ణ చెప్పిన డైలాగ్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించింది. దర్శకుడు బోయపాటి శ్రీను ఈ డైలాగ్‌ను బాలకృష్ణ పాత్ర తీవ్రతను, ఉగ్ర రూపాన్ని చూపించేలా తీర్చిదిద్దిన తీరు అద్భుతం. ఈ పవర్-ప్యాక్డ్ విజువల్స్ మరియు డైలాగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ రికార్డు వ్యూస్ సాధిస్తున్నాయి.'అఖండ' (2021) చిత్రం సాధించిన భారీ విజయం నేపథ్యంలో, దాని సీక్వెల్ లిలి'అఖండ 2'లిలిపై ప్రేక్షకులలో విపరీతమైన అంచనాలు ఉన్నాయి. ఈ గ్లింప్స్ ఆ అంచనాలను మరింత పెంచేలా ఉంది. మొదటి భాగంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న బాలకృష్ణ ఉగ్రరూపం, యాక్షన్ సన్నివేశాలు ఈ రెండో భాగంలో మరింత హై-వోల్టేజ్‌లో ఉండబోతున్నాయని ఈ గ్లింప్స్ స్పష్టం చేస్తోంది. సినిమా మేకింగ్ విలువలు, యాక్షన్ కొరియోగ్రఫీ ఉన్నత స్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, 'అఖండ 2' 'బ్లాస్టింగ్ రోర్' గ్లింప్స్ బాలయ్య-బోయపాటి కాంబినేషన్ యొక్క మ్యాజిక్‌ను మరోసారి రుజువు చేసింది. కేవలం చిన్న టీజర్ ద్వారానే సినిమా పవర్ ఏ స్థాయిలో ఉండబోతుందో ప్రేక్షకులకు రుచి చూపించారు. ఈ గ్లింప్స్ విడుదలైన తర్వాత, సినిమా విడుదల కోసం అభిమానులు మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. త్వరలోనే తదుపరి అప్‌డేట్‌లను ప్రకటిస్తారని సినీ వర్గాలు చెబుతున్నాయి.

# సౌత్ సినిమాల ఎదుగుదల సంతోషకరం: నటి ప్రియమణి



హైదరాబాద్ : దక్షిణాది సినిమాల ఎదుగుదల, వాటిని ప్రేక్షకులు ఆదరిస్తున్న తీరుపై ప్రముఖ నటి ప్రియమణి సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, వివిధ భాషల్లోని కంటెంట్‌ను స్వీకరించడానికి ప్రేక్షకులు మరింత సుముఖంగా ఉన్నారని ఆమె తెలిపారు. "చివరకు ప్రజలు దక్షిణాది సినిమాలను చూస్తున్నందుకు, ప్రాంతీయ భాషల్లో రూపొందించిన చిత్రాలను అంగీకరిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఇది ఎప్పుడూ ఉండేదే, కానీ అప్పట్లో దీనికి అంత ప్రాముఖ్యత లభించలేదు," అని ప్రియమణి అన్నారు. ప్రస్తుతం ఈ మార్పును గమనించడం చాలా ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. సినిమాలతో పాటు, చిత్ర పరిశ్రమలోని మొత్తం వ్యవస్థకు ఈ ఆదరణ విస్తరించిందని ప్రియమణి అభిప్రాయపడ్డారు. "ప్రతి భాషలో అద్భుతమైన సినిమాలు వచ్చాయిబీ వాటి గురించి ఇంతకు ముందు మాట్లాడేవారు కాదు. కానీ ఇప్పుడు మాట్లాడుతున్నారు, అది చాలా గొప్ప విషయం. కేవలం సినిమాల గురించే కాకుండా, సాంకేతిక నిపుణులు, నటులు, దర్శకుల గురించి కూడా చర్చ జరుగుతోంది," అని ఆమె వివరించారు. ఈ మార్పు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, మొత్తం పరిశ్రమకు మేలు చేస్తుందని ఆమె అన్నారు.ప్రాంతీయ మరియు హిందీ సినిమా మధ్య సరిహద్దులు చెరిగిపోతున్నాయని ప్రియమణి ఆశాభావం వ్యక్తం చేశారు. "ఆ సరిహద్దులు కొంతవరకు మసకబారుతున్నాయని నేను భావిస్తున్నాను, మరియు అవి ఏదో ఒక రోజు పూర్తిగా చెరిగిపోవాలని నేను ఆశిస్తున్నాను," అని ఆమె అన్నారు. భాషా భేదాలు లేకుండా, మంచి కంటెంట్‌ను దేశవ్యాప్తంగా ఆదరించడం అనేది ఆరోగ్యకరమైన పరిణామమని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.సినిమా మరియు  వేదికలపై పనిచేయడం మధ్య ఉన్న తేడాను గురించి కూడా ప్రియమణి ఈ సందర్భంగా పంచుకున్నారు. మెయిన్‌స్ట్రీమ్ సినిమాలో ఒకే రకమైన పాత్రలకు పరిమితమయ్యే అవకాశం ఉ ంటుందని, కానీ (ఓటీటీ) కంటెంట్‌లో ప్రయోగాలు చేయడానికి మరియు వైవిధ్యమైన పాత్రలు పోషించడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. మొత్తానికి, దక్షిణాది చిత్రాలకు వస్తున్న ఆదరణ పట్ల ఆమె తన సంతోషాన్ని, పరిశ్రమలో వస్తున్న మార్పుల పట్ల తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# 'గాంధారి'లో తాప్సీ తెగువ

## – డూప్ లేకుండా యాక్షన్ సీన్స్, రివెంజ్ డ్రామా...



బాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ, తన నటనకు ప్రాధాన్యతనిచ్చే నటిగా పేరుగాంచిన తాప్సీ పన్ను, తన తాజా చిత్రం 'గాంధారి' కోసం మరోసారి సరికొత్త యాక్షన్ అవతార్‌లో కనిపించబోతున్నారు. కిడ్నాప్ అయిన తన కుమార్తెను కాపాడుకోవడం కోసం ఒక తల్లి చేసే సాహసాలు, పడే పోరాటమే ఈ రివెంజ్ డ్రామా యొక్క ప్రధాన కథాంశం. ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు చాలా ఎక్కువ మొత్తంలో ఉండగా, తాప్సీ వాటిని మరెవరి సహాయం లేకుండా, అంటే డూప్ (బాడీ-డబుల్) లేకుండా స్వయంగా చేశారు. ఈ సన్నివేశాలు సహజంగా మరియు శక్తివంతంగా కనిపించాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.దేవాశిష్ మఖీజా దర్శకత్వంలో మరియు కనికా ధిల్లాన్ రచన, నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రం తల్లి-బిడ్డల మధ్య ఉన్న లోతైన బంధాన్ని, ఒక తల్లి తన బిడ్డ కోసం ఎంత దూరం వెళ్లగలదో అనే అంశాన్ని చాలా శక్తివంతంగా చూపిస్తుంది. ఈ సినిమాలో తాప్సీ ఒక ఉగ్రరూపం దాల్చిన, దృఢ నిశ్చయం గల తల్లి పాత్రలో కనిపిస్తారు. తాప్సీ ఈ సినిమా గురించి మాట్లాడుతూ, ఇది కేవలం మానసికంగానే కాక, శారీరకంగా కూడా చాలా డిమాండింగ్ అయిన ప్రాజెక్ట్ అని తెలిపారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని, ఒక కొత్త నటుడిలా ప్రతి షాట్‌కు తన శక్తిని మొత్తం ధారపోసినట్లు ఆమె చెప్పారు. ఈ యాక్షన్-థ్రిల్లర్ చిత్రం యొక్క షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా, కష్టపడి పనిచేయడం వల్ల కలిగిన శారీరక గాయాల గురించి ప్రస్తావిస్తూ, "కొన్ని గాయాలు మునుపెన్నడూ లేని సంతృప్తిని ఇస్తాయి" అని తాప్సీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'గాంధారి' చిత్రం థియేటర్లలో కాకుండా, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అయిన నెట్‌ఫ్లిక్స్ ద్వారా ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఈ సంవత్సరంలోనే ఈ సినిమా ఓటీటీలో విడుదలయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ చిత్రంలో ఇష్వాక్ సింగ్ కూడా ఒక ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. మొత్తం మీద, డూప్ లేకుండా యాక్షన్ సీక్వెన్స్‌లలో నటించిన తాప్సీ యొక్క తెగువ, మరియు ఒక తల్లి పోరాటంతో కూడిన కథాంశం 'గాంధారి' చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలను పెంచింది. ఈ సినిమా తాప్సీ కెరీర్‌లో మరో బలమైన పాత్రగా నిలిచిపోతుందని భావిస్తున్నారు.

# ఆసియా కప్ కప్పు అందజేత వివాదంపై రచ్చ



దుబాయ్ : ఆసియా కప్ గెలిచిన తరువాత విజేత అయిన భారత జట్టుకు కప్పును అందించడంలో జరిగిన ఆలస్యం మరియు వివాదం క్రీడా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశమైంది. విజేత జట్టు కప్పును అందుకోవడానికి ఎక్కువ సమయం వేచి చూడాల్సి వచ్చిందని, కనీసం మైదానంలోకి కూడా ట్రోఫీని తేవడానికి చాలాసేపు పట్టదని భారత యువ ఆటగాడు తిలక్ వర్మ స్వయంగా వెల్లడించడం ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది.పాకిస్తాన్ క్రికెట్ మండలి అధ్యక్షులు కప్పును తీసుకుని పారిపోయాడని, ఆ తరువాత నిబంధనలకు విరుద్ధంగా తమ కార్యాలయంలో దాచి ఉంచాడని వార్తలు వచ్చాయి. దీనిపై భారత్‌కు చెందిన క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కప్పు విషయంలో జరిగిన ఈ అవకతవకలపై పాకిస్తాన్ మండలి అధ్యక్షులకు భారత క్రికెట్ నియంత్రణ మండలి తరపున గట్టి హెచ్చరికలు జారీ అయ్యాయని సమాచారం. అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంబంధించిన నిబంధనలు, క్రీడా స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ ఇలా ప్రవర్తించడం సరైనది కాదని భారత క్రికెట్ మండలి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ మొత్తం సంఘటన రెండు దేశాల క్రికెట్ మండలాల మధ్య ఉన్న సంబంధాలను మరింత దెబ్బతీసే అవకాశం ఉంది.

# ప్రో కబడ్డీ లీగ్ తాజా విశేషాలు



బెంగళూరు : ప్రస్తుతం కొనసాగుతున్న పన్నెండవ ప్రో కబడ్డీ లీగ్ పోటీలు తుది దశకు చేరుకుంటున్నాయి. ఈ కబడ్డీ సమరంలో బెంగళూరు బుల్స్ జట్టు అద్భుతమైన ఆటతీరుతో ముందుకు సాగుతూ, పట్టికలో అగ్రస్థానం దిశగా అడుగులు వేస్తోంది. గురువారం నాడు జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్ గుజరాత్ జెయింట్స్ జట్టును చిత్తు చేసి విజయం సాధించింది. ఈ గెలుపుతో బెంగళూరు జట్టు చివరి నాలుగు జట్లలో అంటే ప్లేఆఫ్స్‌లో చోటు దక్కించుకుంది. మిగిలిన జట్లు సైతం చివరి నాలుగు స్థానాల కోసం హోరాహోరీగా పోరాడుతున్నాయి. మరోవైపు, తెలుగు రాష్ట్రాలకు చెందిన తెలుగు టైటాన్స్ జట్టు కూడా ప్లేఆఫ్స్‌లో చోటు సంపాదించాలంటే రాబోయే మ్యాచ్‌లలో మంచి ప్రదర్శన చేసి, విజయాల శాతం పెంచుకోవాల్సిన అవసరం ఉంది. పోటీ తీవ్రంగా ఉన్నందున ఏ జట్టు కప్పును గెలుచుకుంటుందో అనే ఉత్కంఠ కబడ్డీ అభిమానులలో నెలకొని ఉంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com